
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు 8





# తాళం ఖరీదు 30 వేలు..!



**రహస్యంగా సెటిల్మెంట్...?**

**తాళం వేశారు... ద్వారం తెరిచారు**

**ప్రజల్లో చెక్కర్లు కొడుతున్న తాళం అవినీతి...**

**రహస్యం తెలిసిందిలే సారు...**

**నలుగురిలో పడ్డ పాము చావదని తెలియదా సారు...**

**తిరువూరు మేజర్ న్యూస్ :** ఇతను ఒక పెద్ద అధికారి ఇతనికి తెలిసిందల్లా దండుకోవడం, దోచుకోవడం, దాచుకోవడమేనంట, ఇప్పటికే ఇతనిపై అవినీతి పుకార్లు షికార్లు కొడుతున్న సంగతి ప్రజల్లో చర్చాంశ నియమంగా మారుతుంటే... ఈ గుసగుసలు నా గురించి కాదులే నన్ను కాదులే అని తన తోటివారి దగ్గర చెబుతుండడం విశేషం... ఇది ఎలా ఉన్నదంటే పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ నన్నెవరూ చూడలేదులే, నన్నెవరూ కనిపెట్టడం లేదులే అనుకుంటున్న సామెత ఖచ్చితంగా ఈ సార్ కి వర్తిస్తుంది. తిరువూరు మండలంలో మరొక అవినీతి ఆలస్యంగా బట్టబయలు అయింది. గతంలో మండల కేంద్రం లో ఆ కార్యాలయంలో ఆయనే మోనార్క్ అట అంటూ వచ్చిన కథనం పాఠకులకు తెలిసిందే. సరిగ్గా అట్లాంటిదే మరొక విషయం సమాజంలో బట్టబయలైనా ఆ పెద్ద సారు మాత్రం తూచ్ అంటూ చేతులు కడుక్కోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇంత జరిగాక సార్ నీ కచ్చితంగా ఒకటి అడుగుదాం... 30 వేలు తీసుకొని తాళం ఇచ్చింది నిజం కాదా...? నలుగురి మధ్య జరిగింది నిజం కాదా..? ఈ నెల 11 వ తేదీ సుమారు 12 గంటల సమయంలో మీరు అక్కడికీ వెళ్ళింది నిజం కాదా...? తాళం వేసింది నిజం కాదా...? 12 వ తేదీ మధ్యాహ్నం తాళం ఇచ్చింది నిజం కాదా...? చూసిన వారు నిజమే అంటున్నారు సారు... ప్రతి పనిలో ప్రతిదానికి అవినీతికి పాల్పడుతూ తోటి క్రింది స్థాయి ఉద్యోగులకు ఏం నేర్పిస్తున్నారు మీరు...? మిమ్మల్ని చూసి వాళ్ళు ఏం నేర్చుకోవాలి సారు... ఒక అవినీతి అనకొండ లాగా తయారైన పరిస్థితులు చూచి తోటి అధికారులే ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి ఇక్కడ దాపురించింది. అధికారులు సహాయపడతారని ఆశతో ప్రతి పేదవాడు ఏదో ఒక పని కోసం అధికారుల గుమ్మం తొక్కుతారు. పేదవాడు మొదలుకొని ధనవంతుడు వరకు అధికారులు తమ పనులు చేస్తారని ఆశతో కార్యాలయాలకు వస్తే అధికారులు మాత్రం పనిని బట్టి రేటు ఫిక్స్ చేసి ముక్కు పిండి వసూలు చేసేలా ప్రవర్తిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఎవరి దగ్గరికి వెళ్ళాలో అర్థం కాక వారు వచ్చిన పని కాక అర్థం కాని పరిస్థితిలో ప్రజలు అయోమయానికి గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా మండలంలో పలు గ్రామాల నుండి తమ పనులు నిమిత్తం కార్యాలయాలకు వస్తే పని అవుతుందని నమ్మకం కలిగించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయవలసిన అవసరం ఉంది. కార్యాలయాల్లో అవినీతి అనకొండలు ఉండటం వలన ప్రజలు ఎవరూ సంతోషంగా ఉండరనే విషయం అర్థం అవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి అవినీతి అధికారుల భరతం పడితే తప్ప ప్రజలకు

మిగతా 2లో

## దేవాదాయ శాఖ ఈఈ రాంబాబుకు షోకాజ్ నోటీసులు

విధి నిర్వహణలో అలసత్వంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం

2

## కాలినడకన కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన

**దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణ**

**హోల్డింగ్ ప్రాంతాల పరిశీలన**

**ఎక్కడా భక్తులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** భక్తులకు ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా దసరా మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 22న ప్రారంభమయ్యే దసరా మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. 15 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశమున్నందున అందుకు తగ్గట్లు చేసిన ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు లేకుండా అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూలా నక్షత్రం రోజున అధిక సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. హోల్డింగ్ పాయింట్లతో పాటు కేశఖండనశాల, స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, పార్కింగ్, భద్రత.. ఇలా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. గిరి ప్రదర్శనతో ముడిపడిన అంశాలనూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయా మార్గాలను పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిరంతర పర్యవేక్షణతో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తక్షణం పరిష్కరించేందుకు, కమ్యూనికేషన్ పరంగా వేగాన్ని అందిపుచ్చుకునేందుకు, సమన్వయ సాధనకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనం, నగర పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా ఈసారి ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

**రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్ నియామకం**

## ఒక చారిత్రాత్మక నిర్ణయం



వివరాలు 8 లో

## వైసీపీ ఆధ్వర్యంలో..
## ఛలో మెడికల్ కాలేజి

4 లో

(మొదటిపేజీ తరువాయి)

## తాళం ఖరీదు 30 వేలు..!

మేలు జరిగే పరిస్థితి లేదని తెలుస్తోంది, తాళం ఖరీదు 30 వెలు అవినీతిపై మొన్న నిజం తెలిసిన ప్రజలు ఈ రోజు ఆ సంగతి ఏమి జరిగిందో తెలియక నిజ నిజాలకోసం ఆత్రుతతో ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది. తాళం కరీదు 30 వెలెంటి అని ఆశ్చర్య పోతున్నారా... ఈ తాళం కథేంటో తెలుసుకోవా లనిపిస్తుందా... ఈ తాళం చెవి కథ తెలియాలంటే ఆధారాలతో మరో సంచికలో మీ ముందుకు బట్టబయలుకు సిద్ధం..

## దేవాదాయ శాఖ ఈఈ రాంబాబుకు షోకాజ్ నోటీసులు

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** అత్యంత ప్రతిష్టాత్మక విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో విఫలమైనందుకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుపై జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వారి కార్యాలయం ద్వారా షోకాజ్ నోటీసులు జారీచేశారు. వీఎంసీకి సమీపంలోని కేశఖండన ప్రాంతంలో తెల్లని వస్త్రంతో సీలింగ్ వేయాలని.. అదేవిధంగా హోల్డింగ్ ఏరియా కంపార్ట్‌మెంట్ ఎత్తును ఆరు అడుగుల వరకు పెంచాలని గతంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు ఆదేశాలిచ్చారు. అయితే మహోత్సవాలకు సంబంధించి నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన సమయంలో గతంలో ఇచ్చిన స్పష్టమైన సూచనలు పాటించడంలో ఎండోమెంట్ విభాగం డౌన్ హిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు విఫలమైనట్లు గుర్తించారు. ఇది జిల్లా పరిపాలనకు విఘాతం కలిగిస్తోందంటూ షోకాజ్‌నోటీసు జారీచేశారు. రెండు రోజుల్లోపు లిఖిత పూర్వక వివరణ సమర్పించాలని, విధి నిర్వహణలో అలసత్వానికి చర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలియజేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలోపు వివరణ అందకపోతే, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

## ఐసీడీఎస్ పోషణ్ అభియాన్ ముఖ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** శుక్రవారం కలెక్టరేట్‌లో ఐసీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటుచేయగా.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఐసీడీఎస్ పోషణ్ అభియాన్ ముఖ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. గ్రోత్ మానిటరింగ్ చార్ట్ ప్రదర్శన, చైల్డ్ సెల్ఫీ స్టాండ్ తదితరాల ద్వారా సందర్శకులకు ఐసీడీఎస్ ద్వారా అందుతున్న సేవలను అధికారులు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయిగీత తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లలో పండగ వాతావరణం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లలో పండగ వాతావరణం హజ్ కమిటీ చైర్మన్ హాజి హసన్ భాషా, కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ శుక్రవారం విజయవాడలోని హజ్ కమిటీ ఆఫీసులో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన వాహన మిత్ర పథకం రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లలో ఆనందం నెలకొన్నది కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి అని ఈ సందర్భంగా హసన్ భాషా కొనియాడారు గతంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తూ రాష్ట్రానికి అప్పుల ఊబిలో నెట్టేసిందని అయితే చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల కోసం వాహన మిత్ర ప్రకటించడం హర్షం వ్యక్తం చేశారు శ్రీ శక్తి ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటోడ్రైవర్లపై ఆర్థిక భారం పడే పరిస్థితి గమనిం చిన సీఎం వాహన మిత్ర పథకం ఆటో డ్రైవర్లకు ఆదుకుంటుందని గత వైసిపి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10,000 ఇచ్చి ఫైనల రూపంలో అధికం వసూలు చేసింది అని విమర్శించారు ఆర్థికంగా బలపడడానికి వా హన మిత్ర తోడ్పడుతుందని వారి కుటుంబాలకు ఈ సాయం బలపెడు తుందని సూపర్ సిక్స్ ఎన్నో కార్యక్రమాలు చంద్రబాబు నాయుడు చేస్తూ ప్రజల పక్ష పాతి అని నిరూపించుకున్నారు.గత ప్రభుత్వ పాలనలో ఆటో డ్రైవర్లకు అ న్యాయం ఫైన్లు విధించి ఆ కుటుంబాలకు నష్టం కలిగించారని గుర్తు చేశారు.

# గతం కంటే ఘనంగా.. దసరా మహోత్సవాలు

### సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శనాలకు ఏర్పాట్లు

### మంత్రుల బృందం సమన్వయ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ : గతం కంటే ఘనంగా దసరా మహోత్సవాలను నిర్వహిస్తామని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి సంతృప్తికరంగా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా మహోత్సవాలు-2025 ఏర్పాట్లపై మోడల్ గెస్ట్ హౌస్‌లో మంత్రుల బృందం.. అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో వీకే శీనా నాయక్ తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. అధునాతన క్యూ లైన్లు, హోల్డింగ్ ఏరియాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, భక్తుల భద్రత, స్నాన ఘట్ల వద్ద ఏర్పాట్లు, ప్రసాదాల పంపిణీ, అన్న ప్రసాదం, కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు, ప్రోటోకాల్ దర్శన సమయాలు.. ఇలా వివిధ అంశాలపై చర్చించి.. వివిధ నిర్ణయాలు తీసుకున్నారు. గతేడాది 9 రోజుల్లో దాదాపు 13 లక్షల మంది వచ్చారని.. ఈసారి ఆ సంఖ్య 20 లక్షలకు చేరే అవకాశమున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా చేస్తున్న ఏర్పాట్లపైనా సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దసరా మహోత్సవాల్లో సామాన్య భక్తులే ప్రాధాన్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను తగ్గిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రముఖులకు మాత్రమే అంతరాలయ దర్శనం కల్పిస్తామని, రిఫరెన్స్ లేఖలపై వచ్చే వారు బంగారు వాకిలి నుంచే అమ్మవారిని దర్శించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య వీఐపీ దర్శనాలు ఉంటాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. శరన్నవరాత్రులు అన్ని రోజులు 500 రూపాయల దర్శన టికెట్‌ను రద్దు చేశామని, ఆ క్యూ లైన్ ను కూడా సాధారణ భక్తులకు వినియోగిస్తామని తెలిపారు. మూలా నక్షత్రం, విజయదశమి పర్వదినం రోజులలో ఎలాంటి టికెట్లు విక్రయించమని, పూర్తి ఉచిత దర్శనాలే ఉంటాయని, ఆయా రోజుల్లో భక్తులందరికీ లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేస్తామని తెలిపారు. మూలా నక్షత్రం రోజున గౌరవ ముఖ్యమంత్రి అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలు చేయడం వల్ల భక్తుల సంఖ్య గత సంవత్సరం కంటే అధికంగా ఉండే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. 4000 మంది పోలీస్ యంత్రాంగం, వెయ్యి మంది రెవెన్యూ, వివిధ శాఖల ఉద్యోగులు, 3000 మంది పురపాలక ఉద్యోగులు దసరా ఉత్సవాల్లో బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. 500 సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని, 24 డ్రోన్లను వినియోగిస్తున్నామని చెప్పారు. కృత్రిమ మేధ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. 1.8 కి.మీ. క్యూలైన్ల లో ప్రతి 50 మీటర్లకు ఒక క్యూఆర్ కోడ్ ఉంటుందని, భక్తులు ఇబ్బందులు ఎదురైతే దాన్ని స్కాన్ చేసి తెలియజేస్తే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరూ సహకరించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. సమావేశంలో ముఖ్య ఉత్సవాల అధికారిణి డి.భ్రమరాంబ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ ఉత్సవ్ విజయవంతానికి విఘ్నేశ్వరుని ఆశీస్సులు కోరిన ఉత్సవ్ కమిటీ సభ్యులు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నగరంలోని కెనాల్ రోడ్‌లో గల శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు, విజయడ వాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ముత్తవరపు మురళీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ సన్నిధిలో ఎంపీ కేశినేని శివనాథ్, మురళీ కృష్ణ వినాయక స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను స్వామివారి కి సమర్పించారు. అనంతరం వీరికి వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, విజయవాడ ఉత్సవ్ రాష్ట్రానికి గర్వకారణం కానున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుక. ఎలాంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరగాలని విఘ్నేశ్వరుని ప్రార్థించాను. ప్రజలందరి భాగస్వామ్యం, ఆశీర్వాదాలతో ఇప్పటికే నగరంలో పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. అలాగే యువత నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవంలో పాల్గొని విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని ఆస్వాదించాలని పిలుపునిచ్చారు. విజయవాడ ఉత్సవ్ ద్వారా స్థానిక కళాకారులకు, సాంస్కృతిక ప్రతిభలకు వేదిక లభిస్తుందని, నగర పర్యాటకానికి మరింత గుర్తింపు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రికను కనకదుర్గమ్మకు సమర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో విజయవాడ ఉత్సవ్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్, ముత్తవరపు మురళీకృష్ణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రికను అమ్మవారికి సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ శివనాథ్ కి ఆలయ ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రిక ను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలతో ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలని కాంక్షిస్తూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. విజయవాడ సాంస్కృతిక వైభవం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టడమే తమ లక్ష్యమని, కనకదుర్గమ్మ కటాక్షంతో ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందనే నమ్మకం ఉందని తెలిపారు. అలాగే విజయవాడ సాంస్కృతిక విలువలను ప్రోత్సహించేలా, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పాల్గొని విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## 15 వేల లోపు టాబ్లెట్ విభాగాన్ని

# సరికొత్త మోటో ప్యాడ్ 60 నియో తో విస్తరిస్తున్న మోటరోలా




**విజయవాడ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ ఏఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, భారతదేశంలో తన ఎకోసిస్టమ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించేందుకు, ఈరోజు సరికొత్త మోటో ప్యాడ్ 60 నియోను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వినోదం, సృజనాత్మకత, ఉత్పాదకతను సజావుగా మిళితం చేయడానికి రూపొందించబడిన ఈ టాబ్లెట్, 90హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన ఏకైక 11" 2.5కె డిస్‌ప్లేతో తన విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది. రాయడం, స్కెచింగ్, తక్షణ శోధన కోసం బాక్స్ లోపల మోటో పెన్ తో బండిల్ చేయబడింది. కేవలం 490 గ్రా. బరువు, 6.9 మి.మీ. సన్నని కొలతలు కలిగిన మోటో ప్యాడ్ 60 నియో తన తరగతిలో అత్యంత తేలికైన, సన్నని 5జి-రెడీ టాబ్లెట్. ఇది ప్రయాణంలో ఉపయోగించడానికి అనువు గా ఉంటుంది. సులభమైన ఫైల్ బదిలీ, స్క్రీన్ షేరింగ్, క్రాస్ డివైస్ కంట్రోల్ కోసం అధునాతన స్మార్ట్ కనెక్ట్ ఫీచర్ ద్వారా శక్తివంతం. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 5జి ప్రాసెసర్‌తో వస్తుంది. ఇది మల్టీ టాస్కింగ్, స్ట్రీమింగ్, గేమింగ్, మరిన్నింటికి సున్నితమైన పనితీరును అందిస్తుంది. అన్నీ ప్రీమియం పాంటోన్-క్యూరేటెడ్ బ్రాంజ్ గ్రీన్ డిజైన్‌లో చుట్టబడి ఉంటాయి. మోటో ప్యాడ్ 60 నియో ఈ విభాగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. ఈ విభాగంలో ఒకేఒక్క 11-అంగుళాల 2.5కె డిస్‌ప్లేగా పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న 90హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉంది. ఇది చదువు, స్ట్రీమింగ్, గేమింగ్‌ను గతం లో కంటే మరింతగా లీనమయ్యేలా చేస్తుంది. లెక్చర్స్ లోని స్ఫుటమైన వివరాలు, సినిమాల్లోని శక్తివంతమైన విజువల్స్ మొదలుకొని వేగవంతమైన గేమ్‌లలో ఫ్లూయిడ్ మోషన్ వరకు, డిస్‌ప్లే ప్రతి కార్యాచరణను సజావు గా, ఆకర్షణీయంగా అనిపించేలా చేస్తుంది. మోటో పెన్‌తో వినియోగదారులు తక్షణమే శోధించడానికి సులభంగా రాయవచ్చు. స్కెచ్ చేయవచ్చు లేదా సర్కిల్ చేయవచ్చు. ఇది ఉత్పాదకత, సృజనాత్మకత రెండింటినీ పెంచుతుంది. కేవలం 490 గ్రా., 6.9 మిమీ సన్నని, మోటో ప్యాడ్ 60 నియో ఈ విభాగంలో అత్యంత తేలికైన, సన్నని 5జి-రెడీ టాబ్లెట్. ఇది రాజీ లేకుండా పోర్టబిలిటీని పునర్నిర్వచించింది. దీని సొగసైన ప్రొఫైల్ బ్యాగ్‌లోకి జారుకోవడం లేదా ఒక చేతిలో హాయిగా తీసుకెళ్లడాన్ని సులభం చేస్తుంది. అంతేగాకుండా, ఈ విభాగంలో చాలా అరుదుగా ఉండే అంతర్నిర్మిత 5జి కనెక్టివిటీ, ప్రయాణంలో ఉత్పాదకత, వినోదాన్ని అంతరాయం లేకుండా ఉంచుతుంది. తన స్లిమ్ ఫామ్ ఫ్యాక్టర్‌కు అనుబంధంగా డాల్బీ అట్మోస్‌తో ట్యూన్ చేయబడిన లీనమయ్యే క్వాడ్-స్పీకర్ సిస్టమ్ ఉంది. ఇది ప్రతి తరగతి, సినిమా లేదా ప్లేజాబితాలో మిమ్మల్ని చుట్టుముట్టే శక్తివంతమైన, సినిమాటిక్ ధ్వనిని అందిస్తుంది. మోటరోలా స్మార్ట్ కనెక్ట్ ఇంటిగ్రేషన్ మోటో ప్యాడ్ 60 నియో ని ఏవైనా స్మార్ట్‌ఫోన్లు, పీసీలతో ఏకీకృతం చేస్తుంది. ఇది సులభమైన క్రాస్-డివైజ్ వర్క్‌ఫ్లోలను అనుమతిస్తుంది, ఉత్పాదకతను పెంచుతుంది. క్రాస్ కంట్రోల్‌తో, వినియోగదారులు తమ ఫోన్, పీసీ, టాబ్లెట్‌ను ఒకే కీబోర్డ్, మౌస్‌ని ఉపయోగించి ఆపరేట్ చేయవచ్చు. తద్వారా యాప్ కంటిన్యుటీ అనేది యాప్‌లు స్క్రీన్‌లలో అంతరాయం లేకుండా సజావుగా తిరిగి ప్రారంభమయ్యేందుకు వీలు కల్పిస్తుంది. స్మార్ట్ క్లిప్‌బోర్డ్, ఫైల్ ట్రాన్స్‌ఫర్ వంటి ఫీచర్లు పరికరాల మధ్య డ్రాగ్, డ్రాప్, కాపీ, పేస్ట్‌ను సుల భంగా చేస్తాయి. స్వైప్ టు స్ట్రీమ్ అనేది యాప్‌లు లేదా మీడియాను టాబ్లెట్ నుండి పీసీ లేదా ఫోన్‌కు తక్షణమే తరలించడానికి వీలు కల్పిస్తుంది. అదనపు బహుముఖ ప్రజ్ఞ కోసం, ప్రో వెబ్‌క్యామ్ మోడ్ అనేది టాబ్లెట్ లేదా ఫోన్‌ను పీసీల కోసం అధిక-నాణ్యత వెబ్‌క్యామ్‌గా మారుస్తుంది. స్మార్ట్, మరింత కనెక్ట్ చేయబడిన అనుభవాలను అందిస్తుంది.

# విక్రేతల లావాదేవీలలో 25 శాతం వృద్ధి నమోదు చేసిన ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** విక్రేతల లావాదేవీలలో 25 శాతం వృద్ధి ను ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ నమోదు చేసిందని, వచ్చే ఆర్థిక సంవత్సరంకి మరింత వృద్ధి జరిగే అవకాశం ఉందని ఫ్లిప్‌కార్ట్ ఎస్ వి పి, మార్కెట్‌ప్లేస్ హెడ్ సకేత్ చౌదరి తెలిపారు. భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, పండుగ సీజన్ సమీపిస్తున్న కొద్దీ దాని విక్రేత పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఉందన్నారు. గత ఆరు నెలల్లో విక్రేతల లావాదేవీలలో 25 శాతం నుంచి 30 శాతం పెరుగుదల, పండుగ కాలం (జూన్ – ఆగస్టు 2025) వరకు త్రైమాసికంలో 30 శాతం వరకు వృద్ధితో, ఫ్లిప్‌కార్ట్ మార్కెట్‌ప్లేస్ లక్షలాది ఎంఎస్ఎంఈలు, చేతివృత్తులవారు, వ్యవస్థాపకులు భారతదేశంలోనే అతిపెద్ద షాపింగ్ ఈవెంట్‌కు సిద్ధం కావడానికి వీలు కల్పిస్తోందన్నారు. ఏఐ ఆధారిత సాధనాలు, సరళీకృత విక్రేత పరిష్కారాలు, వేగవంతమైన సెటిల్మెంట్స్, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో స్థిరమైన విస్తరణ ద్వారా, విక్రేతలు బలమైన వృద్ధిని చూస్తున్నారన్నారు. రాబోయే పండుగ సీజన్‌ను ఒడిసిపట్టేందుకు మంచి స్థితిలో ఉన్నారు. ఈ వృద్ధిని శిక్షణా సెషన్‌లు, లైవ్ కామర్స్ వంటి కొత్త ఫార్మాట్‌లు, విస్తరించిన ఫుల్ ఫిల్మెంట్ మౌలిక సదుపాయాల ద్వారా బలోపేతం చేస్తున్నారని, పండుగ సమయంలో విక్రేతలు స్థిరంగా స్కేల్ చేయగలరని ఇది నిర్ధారిస్తుందని చెప్పారు. 2025 ప్రారంభం నుండి, లిస్టింగ్, నావిగేషన్, సెటిల్‌మెంట్‌లను సులభతరం చేయడానికి, ఫీజులను క్రమబద్ధీకరించడానికి, డెలివరీ వేగాన్ని మెరుగుపరచడానికి, పునరుద్ధరించబడిన సెల్లర్ హబ్, సెల్లర్ యాప్‌ను ఫ్లిప్‌కార్ట్ రూపొందించింది. ధర, ఎంపిక, రాబడి, మార్కెట్ ట్రెండ్‌లపై రియల్-టైమ్ విశ్లేషణల కోసం ఉచితంగా లభించే ఏఐ -ఆధారిత ఎన్ ఎక్స్ టి ఇన్‌సైట్స్ ప్లాట్‌ఫామ్‌ను ఎంపిక, వేగం, ఇన్వెంటరీపై జెన్ ఏఐ ఆధారిత సిఫార్సులను అందించే సివిపి (కస్టమర్ వాల్యూ ప్రొపోజిషన్) ఇన్‌సైట్‌లతో పాటు విక్రేతలు ఉపయోగిస్తున్నారని చెప్పారు.

## ఎయిరో సైట్ డిజైనర్‌ను విడుదల చేసిన గోడాడీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న వ్యాపారాల కోసం వర్డ్‌ప్రెస్‌తో ఆన్‌లైన్‌లో వ్యాపారాన్ని తీసుకురావడం ఇప్పుడు మరింత సులభం, వేగవంతం అయ్యింది. గోడాడీ తన కొత్త ఏఐ ఆధారిత వెబ్‌సైట్ బిల్డర్ గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఇది కేవలం ఒక చిన్న సంభాషణ ఆధారంగా పూర్తి వర్డ్‌ప్రెస్ సైట్‌ను నిర్మిస్తుంది. గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సర్వే ప్రకారం, 80 శాతం చిన్న వ్యాపార యజమానులు రాబోయే 12 నెలల్లో తమ చిన్న వ్యాపారాలు పెద్ద వ్యాపారాలతో పోటీపడటానికి ఏఐ సహాయపడుతుందని అంగీకరిస్తున్నారు. ఇంకా, భారతీయ చిన్న వ్యాపార యజమానులు ఏఐ సాధనాలను ఉపయోగించడం ద్వారా వారానికి 15 గంటలు ఆదా చేస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఇది వారి వెబ్‌సైట్ నిర్మాణ అవసరాలకు ఎయిరో సైట్ డిజైనర్‌ను ఒక గొప్ప సాధనంగా చేస్తుంది. "వర్డ్‌ప్రెస్ సైట్‌ను వేగంగా లైవ్‌లోకి తీసుకురావడానికి, కోడ్ రాయడం, టెంప్లేట్‌లతో గడపడం ఒక పాత పద్ధతి" అని గోడాడీ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ సెర్గెజ్ గ్రివ్‌కోవ్ అన్నారు. "మీరు మీ వ్యాపారాన్ని ఒక వాక్యంలో వివరించగలిగితే, ఎయిరో సైట్ డిజైనర్ దానిని పేజీలు, కంటెంట్, చిత్రాలుగా మారుస్తుంది. తద్వారా మీరు నిమిషాల్లో ప్రచురించి, మీ సమయాన్ని ముఖ్యమైన పనులపై కేటాయించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

## వీఆర్ఎల సర్వీస్ రూల్స్ అధిక పని ఒత్తిడి తగ్గించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** వీఆర్ఎల సర్వీసు రూల్స్ అధిక పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు కె.మహేష్ అన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ వీఆర్ఎల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు



ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల వీఆర్ఎలు శుక్రవారం నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 30 మంది వీఆర్ఎలు ఉన్నామని, నిత్యావసరాలతో పాటు అన్ని ధరలు పెరిగిపోతున్నా వీఆర్ఎలకు కేవలం రూ.10,985లు మాత్రమే జీతాలు ఇవ్వడం బాధాకరమన్నారు. జీతిభత్యాలు పెరుగుదల లేక, కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వీఆర్ఎలకు పేస్కేలు అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఎలకు వీఆర్వోలుగా, అటెండర్లుగా పదోన్నతలు కల్పించాలని, వీఆర్ఎలకు నైట్ వాచ్ మెన్, అటెండర్ డ్యూటీలు రద్దు చేయాలని, వీఆర్ఎలకు డీఏలు పునరుద్ధరించాలని, వీఆర్ఎల సర్వీస్ రూల్స్ పాటించాలని, అధిక పని ఒత్తిడి తగ్గించాలని, సర్వీస్ రూల్స్ అతిక్రమించి శ్రమదోపిడి చేస్తున్న ఇతర డ్యూటీలను నివారించాలని కోరారు. ఆయా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దారు వినతిపత్రం అందించారు. ఘంటసాల మండల వీఆర్ఎల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.మహేష్, కె.వెంకటేశ్వరరావు, వీఆర్ఎలు సీహెచ్.బాలశ్రీను, కె.రవీంద్ర, బి.దేవకి, కె.మౌనిక, ఎల్.సుధాకర్, పి.అమృతం, గోవిందు, కె.బాలశంకరరావు, పి.నాగ సుబ్రహ్మణ్యం, వి.వేణు గోపాలరావు, ఎం.బసవయ్య, వి.చంద్రరావు, జి.చింతయ్య, ఎం.ఏసుదాసు, ఎం.రామ కృష్ణారావు పాల్గొన్నారు.

## ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ ప్రారంభం




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు వేగవంతమైన సేల్, ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025 ఇప్పుడు స్విగ్గీ, ఇన్‌స్టామార్ట్ యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతోంది. ఈ ఈ నెల 19 నుంచి 28 వరకు, వినియోగదారులకు 10 రోజుల పాటు 50-90 శాతం వరకు అద్భుతమైన ఆదాలను, మెరుపు వేగంతో డెలివరీని, పండుగ ఉత్సాహాన్ని అందిస్తోంది. వినియోగదారులు వివిధ కేటగిరీల్లో భారీ డిస్కౌంట్లు, హాటెస్ట్ లాంచ్‌లు, అగ్రశ్రేణి బ్రాండ్‌ల నుండి పండుగ డీల్స్‌ను ఆశించవచ్చు. అన్నీ 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. 50 వేలకు పైగా ఉత్పత్తులను ఆఫర్ చేస్తూ, ఇన్‌స్టామార్ట్ ఈ సీజన్‌లోని అతిపెద్ద ఆఫర్‌లకు క్విక్ కామర్స్ వేగం, సౌలభ్యాన్ని తీసుకురావడం ద్వారా పండుగ షాపింగ్‌ను పునర్నిర్వచిస్తోంది. పెద్ద గాడ్జెట్‌ల నుండి పండుగకు సిద్ధంగా ఉండే నిత్యావసరాల వరకు, క్విక్ఇండియా మూవ్‌మెంట్ సేల్‌లో ఆపిల్, వన్‌ప్లస్, జెబిఎల్, మార్షల్, లోరియల్ ప్యారిస్, డి'డెకార్, బార్బీ, లెగో, డోవ్ వంటి బ్రాండ్‌లు ఉంటాయి.

## సామ్సంగ్ నుంచి గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, వ్యక్తిగతీకరించిన ఏఐ అనుభవాలు, ఏఐ ఆధారిత ఫోటోగ్రఫీ, ఎడిటింగ్ సాధనాలతో గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈలను ప్రారంభిం చినట్లు ప్రకటించింది. శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలం




ఉండే 4900 ఎంఏహెచ్ బ్యాటరీ, మెరుగైన ఆర్మర్ అల్యూమినియం ఫ్రేమ్‌తో నిండిన గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, సున్నితమైన గేమింగ్ కోసం పెద్ద వేపర్ ఛాంబర్‌తో కూడా వస్తుంది. 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2 ఎక్స్ డిస్‌ప్లే సున్నితమైన, లీనమయ్యే విజువల్స్‌ను అందిస్తుంది. గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ గెలాక్సీ ఏఐ, మెరుగైన ఆడియో టెక్, ఐకానిక్ బ్లేడ్ డిజైన్‌ల ఉత్తేజకరమైన కలయికతో వస్తుంది. ఇది వినియోగదారులను గెలాక్సీ ఎకోసిస్టమ్‌లోకి అడుగుపెట్టి, మెరుగైన జీవనం, ఆరోగ్యాన్ని ఆస్వాదించడానికి అనుమతిస్తుంది. ఈ పరికరం అధునాతన యాక్టివ్ నాయిస్ క్యాన్సిలింగ్‌తో సహా ప్రధాన ఆవిష్కరణలు, మెరుగుదలలను పొందింది. అదే సమయంలో మెరుగైన కాల్ క్వాలిటీ, బ్యాటరీ లైఫ్ సౌకర్యాన్ని అందిస్తుంది.

## స్వర్గీయ మండలి విగ్రహానికి నివాళులర్పించిన వేకనూరు గ్రామస్తులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలను జరుపుకుంటున్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేకనూరు గ్రామ సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి – రాజేష్ దంపతులు, ఉప సర్పంచ్ తుంగల మురళీకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ మాదివాడ రత్నారావుల ఆధ్వర్యంలో గ్రామస్తులు స్థానిక వంతెన సెంటర్లోని స్వర్గీయ మండలి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో. వేకనూరు గ్రామ కూటమి నాయకులు గుడివాక నరహరి కుమార్, గుడివాక దామోదర్, పద్యాల రామాంజనేయులు, తుంగల వెంకన్న, మాదివాడ రాజి, మాదివాడ సుధాకర్, గాజుల శివరామకృష్ణ, తుంగల రాజగోపాల్, మాదివాడ నారాయణ, నూకల శ్రీనివాస్, తుంగల ఆంజనేయులు, టి.సురేష్, అప్పికట్ల పవన్ కుమార్, మాదివాడ రాము, తుంగల వసంతరావు, తుంగల రాజేష్, మాదివాడ మధు, భోగాది రఘు, అందే సాంబశివరావు, శ్రీమన్నారాయణ, భోగాది చంద్రశేఖర్ తదితరులు పాల్గొనగా, కమిటీ నిర్వాహకులు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మత్తి శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.



### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజల వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి అన్నారు. రెడ్డిగూడెం మం డల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సహాయం త్వరగా అందేలా కృషి చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు లబ్దిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానలపాటి వేణుగోపాలరెడ్డి, డిసి చైర్మన్ కొల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్డిగూడెం పార్టీ అధ్యక్షులు చాట్ల చందా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మీకోసం సమావేశపు మందిరంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి పలువురు ఉద్యోగుల నుండి ఆయన స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల వివిధ సమస్యలను ఓపిగ్గా ఆలకించి ఆయన కొన్నిటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో మొత్తం 21 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆదేశించిన నేపథ్యంలో సంబంధిత జిల్లా అధికారులు సత్వరమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో కే చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### చల్లపల్లి ఎంపీడీవోగా ఆనందకుమారి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి ఎంపీడీవోగా ఎం.ఎం. ఆనందకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కంచికచర్ల ఏవోగా పనిచేస్తున్న ఆనందకుమారి పదోన్నతిపై చల్లపల్లి ఎంపీడీవోగా వచ్చారు. చల్లపల్లిలో పనిచేసిన డా. ఎవి.రమణ డీఎల్డీవోగా పదోన్నతిపొందారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఆనందకుమారిని కార్యాలయ సూపరింటెండెంట్ అతావుల్లా, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్నలక్ష్మి, టైపిస్ట్ పూసపాటి బ్రహ్మానందరావు, కార్యదర్శులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావుకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు







### కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

### నందం రామారావు సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావు, న్యూఢిల్లీకి చెందిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) నుండి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఆయన స్వీకరించారు. మచిలీపట్నం నివాసి అయిన నందం రామారావు గత 60 సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్టమైన సేవలందిస్తూ, ప్రజాహితంకై నిరంతరం పోరాడుతున్న కలం యోధుడిగా గుర్తింపు పొందారు. ఆయన దేశవ్యాప్తంగా ఎంపికైన 9 మంది పాత్రికేయులలో ఒకరు. ఇటీవల విజయవాడలో జరిగిన ఎన్యుజె (ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ అవార్డును అందుకోవాల్సి ఉండగా, అనివార్య కారణాల వలన హాజరు కాలేకపోయారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ "మీడియా రంగంలో నందం రామారావు సేవలు ప్రశంసనీయం. నేటి తరానికి ఆయన ఆదర్శం. పాత్రికేయులు సమాజానికి దిక్సూచి లాంటి వారు" అన్నారు. ఆయనను శాలువా, పూలమాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యుజె (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, సమాచార శాఖ పౌర సంబంధాల శాఖ రిటైర్డ్ అధికారి కంచర్ల జయరావు, సీనియర్ పాత్రికేయులు కూరేటి సతీష్, రామకృష్ణ, షరీఫ్, సుబ్రహ్మణ్యం, జీవన్, టీవీ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఛలో మెడికల్ కాలేజి కార్యక్రమం

### భారీగా తరలి వచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు

### ఉచిత విద్య, వైద్యం ప్రజల హక్కు ప్రైవేటీకరణ కారాదు

### అందరికీ వైద్య విద్య అందరికీ వైద్యం...... పేర్ని నాని.



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తముగా కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మించడానికి నిధులను కేటాయించారు. మెడికల్ కళాశాల పనులు కూడా వేగవంతముగా చేసి కాలేజీలను నిర్మించారు.



2024 ఎన్నికలలో విజయం సాధించి నూతన ప్రభుత్వం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుండి నేటి వరకు మెడికల్ కాలేజీలపై నిర్లక్ష్య ధోరణిని అనుసరించి వాటిని కొన్నిటిని అసలు పూర్తి చేయకుండా నిధులు లేవని కారణం చూపుతూ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని వైసిపి నేతలు ఆరోపించారు. ఇటువంటి కూటమి ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలో నిర్మిస్తామని అబద్ధపు నిర్ణయాలు తీసుకొంటుంది అని ఆరోపిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దుర్మార్గమైన నిర్ణయాన్ని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ కాలేజీల ప్రస్తుత పరిస్థితి ని తెలియజేయడానికి"ఛలో మెడికల్ కాలేజ " కార్యక్రమాన్ని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు జిల్లా మచిలీపట్టణం మెడికల్ కాలేజ దగ్గర శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన ను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. కొంతమంది నాయకులను ధర్నా కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం వైసిపి పార్టీ నాయకులను కొంతమందిని అడ్డుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వైయస్సార్ సిపి పార్టీ శ్రేణులు చలో మెడికల్ కాలేజీ కార్యక్రమంలో పాల్గొని మెడికల్ కాలేజీ గేటు వద్దకు చేరుకోవడానికి ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. కాసేపు పోలీసులకు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులకు తోపులాట జరిగింది. దీనితో పోలీసులు వారిని అడ్డుకోవడంతో కాస్తంత హై టెన్షన్ వాతావరణ నెలకొంది. చివరకు పార్టీ నాయకులు, పోలిసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవడంతో నిరసన సద్దుమణిగింది. కాగా కృష్ణాజిల్లా పోలీసులు గురువారం సాయంత్రం నగరంలో 30 యాక్ట్ అమల్లో ఉందని బహిరంగ ప్రదేశాలలో ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని డీఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అయితే జిల్లా పోలీస్ ఆదేశాలను బేఖాతరూ చేస్తూ వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు చలో మెడికల్ కళాశాల కార్యక్రమంను చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పేర్ని నాని మాజీ ఎమ్మెల్యేలు జగన్ మోహన్ రావు, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం వైసీపీ ఇన్చార్జి పేర్ని కిట్టు, పెనమలూరు వైసీపీ ఇంచార్జ్ దేవ భక్తుని చక్రవర్తి, పెడన వైసీపీ ఇన్చార్జి ఉప్పాల రాము, సింహాద్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగామృత ప్రాసనక్రియపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా విధులు నిర్వహించడానికి యోగా సాధన ఎంతగానో ఉపకరిస్తుందని, ఈనెల 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు నగరంలోని గొడుగుపేట కన్యకా పరమేశ్వరి సత్రంలో జరగనున్న యోగా అమృత ప్రాసనక్రియ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో యోగ శ్రీనివాస్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగామృత ప్రాసనక్రియ పై రూపొందించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అందరికీ ఆరోగ్యం ఆనందకరమైన జీవనం పొందాలంటే యోగా సాధన చేయాలన్నారు. మన దైనందిన జీవితంలో ఈ యోగా సాధన ఎంతగానో తోడ్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని చక్కదిద్దే కార్యక్రమం అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్ది రాజు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, మనం విధి నిర్వహణలో అనేక ఒత్తిళ్లకు గురవుతూ ఉంటామని, దానికి యోగ ఒక మహా అద్భుత ఔషధమన్నారు. యోగా శిక్షణ ద్వారా బాడీ సర్వీసింగ్, శంకు ప్రక్షాళన చేయడం జరుగుతుందన్నారు. తొలిసారి ఆర్టీసీ ఉద్యోగులకు యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని దాంతో వారందరూ ఆరోగ్యంగా ఉంటూ ఎంతో ఉత్సాహంగా తమ విధులను నిర్వహించుకుంటున్నారని చెప్పారు. నగరంలోని గొడుగుపేట కన్యకా పరమేశ్వరి సత్రంలో ఈనెల 22 తేదీ సోమవారం నుండి, 30 తేదీ మంగళవారం వరకు, యోగ అమృత ప్రాసన క్రియ నిర్వహించటం జరుగునని, దీనికి సంబంధించి ముందుగా 21వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి అవగాహన సదస్సు, కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కే కన్నమ నాయుడు డిపిఓ జే అరుణ, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, తదితర జిల్లా అధికారులు, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాదు, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్, యోగా సాధకులు గోళ్ళ ప్రసాద్, బెజవాడ శేఖర్, కూనపరాజు సునీల్, కొడాలి సద్గుణ రావు, కృష్ణార్జునులు, నడకుదుటి రాంబ్రహ్మం, ఎస్.రాఘవయ్య పాల్గొన్నారు.

# వరి పంట కోత ప్రయోగాలను శాస్త్రీయంగా, సజావుగా నిబంధనల ప్రకారం పూర్తి చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వరి పంట కోత ప్రయోగాలను శాస్త్రీయంగా, సజావుగా నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో ప్రణాళిక విభాగం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వరి పంట కోత ప్రయోగాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు లకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ 502 గ్రామాల్లో వరి పంటకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద 1614 యూనిట్ల పంట కోత ప్రయోగాలు చేయాల్సి ఉందన్నారు. ఖరీఫ్ కాలంలో గ్రామం ఒక యూనిట్ గా తీసుకోవాలన్నారు. సాధారణ పంటకోత ప్రయోగాల కింద వరి, వేరుశనగ, చెరకు పంటలకు సంబంధించి 180 యూనిట్ల వివరాలు సేకరించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా రైతుల చేత ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తప్పనిసరిగా చేయించేలా ప్రోత్సహించాలన్నారు. నాట్లు వేసిన నెల లోపల నిర్ణీత నమూనాలో పంటకోత ప్రయోగాల వివరాలను పంపించాల్సి ఉంటుందన్నారు. పంట కోత కోసే సమయంలో నిర్ణీతనమూనాలో మరల వివరాలను పంపాల్సి ఉంటుందన్నారుట్రక్ షీట్ జనరేట్ చేసిన తర్వాతనే ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. తేమశాతం పరిశీలించిన పిదప మిల్లుల సామర్థ్యాన్ని బట్టి వరి ధాన్యం కేటాయించాలన్నారుధాన్యం కోత అంచనా వేసి రైతులకు మార్గనిర్దేశం చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి చూపే విధంగా రైతులకు చేయూత అందించాలన్నారు. తద్వారా యూరియా అవసరాలను చాలా వరకు తగ్గించాలన్నారు. పంటల బీమా చెల్లించాక పంట నష్టపోతే రైతులకు బీమ వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ భీమరాజు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, గణాంక అధికారులు పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి పలువురి విరాళాలు

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ దేవస్థానం కు గ్రామానికి చెందిన చెరుకూరి రమేష్ – సరోజిని దంపతులు ఐదు సెంట్ల స్థలాన్ని దానంగా అందజేశారు. ఈ మేరకు ఈ స్థలానికి సంబంధించిన దాన పత్రాలను గ్రామస్తుల సమక్షంలో శ్రీ సీతారామ దేవస్థానం, అభయ ఆంజనేయస్వామి మండపాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ, కమిటీ సభ్యులకు అందజేశారు. దాత రమేష్ దంపతులు అందించిన ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని అభివృద్ధి కమిటీ తీర్మానించినట్లు సత్యనారాయణ తెలిపారు. ఈ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రామానికి చెందిన మూల్పూరి శివరామ ప్రసాద్ జ్ఞాపకార్థం గద్దె విజయ్ కుమార్ – స్వాతి దంపతులు లక్ష 50 వేలరూపాయలు, గన్నే రామారావు జ్ఞాపకార్థం కుమారుడు గన్నే రాజశేఖర్ లక్ష 50వేల రూపాయలు విరాళాలను అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్థలదాతలు రమేష్ దంపతులను, కాంప్లెక్స్ నిర్మాణానికి విరాళాలు అందించిన విజయ్ కుమార్ దంపతులు, రాజశేఖర్ ను అభివృద్ధి కమిటీ తరపున అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## పాము కాటు పై మహిళలకు అవగాహన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పాముకాటుకు గురైన వ్యక్తులను నాటు వైద్యుల వద్దకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకు వెళ్లడం ద్వారా పాముకాటు మరణాలను నివారించవచ్చని కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఏ.వెంకట్రావు సూచించారు. సెప్టెంబర్ 19 శుక్రవారం పాము కాటు నివారణ దినోత్సవం సందర్భంగా స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక మూడవ సచివాలయం వద్ద మహిళలకు పాముకాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట్రావు మాట్లాడుతూ పాముకాటుకు గురైనప్పుడు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అక్టోబర్ 2 వరకు ప్రతి సచివాలయంలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ కమ్మిలి తారకరామారావు ఆధ్వర్యంలో ముగ్గురు టీబీ వ్యాధిగ్రస్తులకు, 35 మంది వృద్ధులకు పౌష్టిక ఆహారం, దోమతెరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మహేష్ డాక్టర్ రాహుల్ ప్రభాకర్ డాక్టర్ రియాజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో ప్రమాద బాధితునికి అండగా ఉంటాం

### నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ భరోసా

### ప్రమాద బాధిత ఆటో డ్రైవరుకు జనసేన ఆధ్వర్యంలో రూ.20వేలు సహాయం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆటో ప్రమాద బాధితునికి అండగా ఉంటామని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ భరోసా ఇచ్చారు. చల్లపల్లి నారాయణరావు నగర్ ఎస్టీ కాలనీకి చెందిన గ్రామ పంచాయతీ తాత్కాలిక పారిశుధ్య కార్మికురాలు కుంభా సునీత కుమారుడు రవితేజ అనే 23ఏళ్ల యువకుడికి వివాహం అయి భార్య, ఏడాదిలోపు కుమారుడు ఉన్నారు. రవితేజ ఆటో నడుపుకుని జీవిస్తూ ఈ ఏడాది మార్చిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం అయ్యాడు. అతని వైద్యం కోసం చల్లపల్లి మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకొని విరాళాలు వేసుకుని రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం వెంకట్రామ్ చేతులమీదుగా బాధితునికి అందచేశారు.


ఈ సందర్భంగా బాధితునితో, అతని తల్లి, భార్యతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వైద్యం కోసం ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం కావాలన్నా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో కృషి చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. యుక్త వయసులో రవితేజ మంచానికి పరిమితం కావటం బాధాకరం అన్నారు. తదుపరి చికిత్సకు ఆసుపత్రికి వెళ్లేందుకు చార్జీలకు డబ్బు లేక ఇబ్బంది పడుతున్న రవితేజకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు సహాయం చేయటం స్ఫూర్తిదాయకం అన్నారు. రెక్కల కష్టంపై జీవించే అభాగ్యుడు రవితేజకు ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్, పైడిపాముల కృష్ణకుమారి మాట్లాడుతూ తమ పారిశుధ్య కార్మికురాలి కుమారునికి వచ్చిన కష్టం తీర్చేందుకు తమవంతు సహాయం అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్, జనసేన టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, జనసేన పార్టీ నాయకులు తోట మురళీకృష్ణ, సూదాని నందగోపాల్, మడమల రంజిత్, ఉరిమి మణికంఠ, ఏపీ చంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ), అడపా రవి, మిరియాల జితేంద్ర, కలపాల ప్రసాద్, రావి రాజేశ్వరరావు (రాజు), ఆకుల పవన్, సూదాని మాధవరావు, సుదాని పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశాలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని మీకోసం సమావేశం మందిరంలో 9 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ ఉత్తర్వు పత్రాలను అందించారు. వారిలో ఏడుగురికి జూనియర్ అసిస్టెంట్లు, ఒకరికి గ్రామ వార్డు సచివాలయం,మరొకరికి ఆఫీస్ సబార్డినేట్ గా నియమించారు. ఉద్యోగం పొందిన వారు బాధ్యతగా వ్యవహరిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా ఉండాలని, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణా తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం




**గన్నవరం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన నైపుణ్య కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రధానోపాధ్యాయులు వి.వి.ఎస్. కృష్ణ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయ సహాయకుని శిక్షణా కోర్సు వచ్చే నెలలో ప్రారంభం కానుంది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి, నిపుణుల ద్వారా శిక్షణ అందించబడుతుంది. స్థానిక పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ, ఈ శిక్షణకు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. దరఖాస్తుల కోసం పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకునే అభ్యర్థులు 9494005725 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

## క్రిబ్కో అధిపతిగా సుధాకర్ చౌదరి ఏకగ్రీవ ఎన్నిక



**గన్నవరం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, జంగంగూడెం గ్రామానికి చెందిన మోహన్ స్పింటెక్స్ పరిశ్రమల వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వల్లభనేని సుధాకర్ చౌదరి జాతీయ స్థాయిలో పేరొందిన సహకార సంస్థ క్రిషక్ భారతి సహకార సంఘం (క్రిబ్కో) అధిపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రేమల్లేలోని మోహన్ స్పింటెక్స్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి అభినందనలు తెలిపిన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, సురేంద్ర కుమార్ దంపతులు.

## అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలను వీఆర్వో, అటెండర్, వాచ్మెన్, డ్రైవర్లుగా పదోన్నతులు కల్పించాలని, నామినీ వీఆర్ఏలకు క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏ సంఘం అధ్యక్షులు జుజ్జువరపు యేసేబు, ఉపాధ్యక్షులు ఉడుముల రవి కిరణ్, వీఆర్ఏలు పాల్గొన్నారు.




## 400 మిలియన్ల పరికరాలకు అందుబాటులోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ ఏడాది చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా 400 మిలియన్ల పరికరాలకు గెలాక్సీ ఏఐ తీసుకురానున్నట్టు సామ్‌సంగ్ ప్రకటించింది. 2024లో, ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ ఫోన్, గెలాక్సీ ఎస్24 సిరీస్‌ను సామ్‌సంగ్ విడుదల చేసింది. ఇది ఏఐ ఆవిష్కరణకు మార్గం సుగమం చేసింది. అప్పటి నుండి మల్టీమోడల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడం ద్వారా సామ్‌సంగ్, తమ మొబైల్ ఏఐ పర్యావరణ వ్యవస్థను విస్తరించింది. వేరబల్స్, టాబ్లెట్‌లు, పిసిలు, అంతకు మించిన ఉత్పత్తులలో ఏఐని మిళితం చేసింది. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ సిరీస్, వన్ యుఐ 8 ద్వారా సామ్‌సంగ్ అత్యంత మెరుగైన ఫీచర్లను చేర్చడంతో గెలాక్సీ ఏఐని మరింత మంది వినియోగదారుల చెంతకు తీసుకువచ్చింది.

## ఎంపి బాలశౌరి జన్మదిన వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్:** జనసేన పామర్రు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ఆ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపర్ల ఎంపిటిసి సభ్యుడు కూనపురెడ్డి సుబ్బారావు, మంటాడ ఎంపిటిసి సభ్యుడు మేరుగు సురేష్, తోటవల్లూరు మండల పార్టీ కార్యదర్శి బర్మా అశోక్, ఉపాధ్యక్షులు తోట గోపి, నాయకులు కటకం మురళి, యలవర్తి రాజేష్, ఎర్రంశెట్టి వీరాస్వామి తదితరులతో పాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవాలు నిర్వహణ



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినపారుపూడి గ్రామంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ నగుళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ బయట ఆహారాలు ఎక్కువగా తీసుకోకూడదని, దానివల్ల పిల్లలు ఎక్కువగా లావు అవటం వల్ల వాళ్లకి అనారోగ్య సమస్యలకు గురవుతారని, బాల్య దశలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు చూడాలని, వారికి పౌష్టికాహారం సకాలంలో సక్రమంగా అదే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, డిజిటల్ అసిస్టెంట్, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో రాష్ట్రీయ పోషణ మాసోత్సవం



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 19 మేజర్ న్యూస్:** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పలు వ్యాధులు దూరమవుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్లు డీ.మేరీ, నసీర్ ఉన్నిసా అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసం లో భాగంగా మండలంలోని డోకిపర్రు సెక్టార్ పరిధిలో చిత్రం అంగన్వాడీ కేంద్రం వద్ద, కవుతరం సెక్టార్ వడ్లమన్నాడు అంగన్వాడీ కేంద్రంలో గుడ్లవల్లేరు సెక్టర్ గుడ్లవల్లేరు అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారంపై తల్లులకు, పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాత శిశు మరణాలు తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమాలలో ఏఎన్ఎంలు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపాలి





**గుడివాడ మేజర్ న్యూస్:** విద్యార్థులు, యువత అనే వ్యత్యాసం లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము – సుఖద దంపతులు కోరారు. గుడివాడ పట్టణం ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్లో గల కైకాల కళామందిర్ ప్రాంగణంలో యాహు సంస్థ, వెనిగండ్ల ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈసదస్సులో పలువురు నిపుణులు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో మమేకమవుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై ఎమ్మెల్యే రాము – సుఖద దంపతులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఉత్సాహంగా సమాధానం చెప్పారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని స్లైడ్ రూపంలో వెనిగండ్ల ఫౌండేషన్ కన్వీనర్ సుఖద విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ డ్రగ్స్ ఏ రూపంలో తీసుకున్నా అనర్ధమేనని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నిండు జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. విద్యార్థి దశలోనే డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. డ్రగ్స్ మత్తులో ఆలోచనా శక్తి కోల్పోయి ఎన్నో అనర్ధాలకు కారకులు అవడమే కాకుండా, ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విద్యార్థులకు తెలిపారు. మన చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబరు 1972 కు సమాచారం అందించడం ద్వారా వారి జీవితాన్ని కాపాడిన వారం అవుతామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వెనిగండ్ల ఫౌండేషన్ కన్వీనర్ సుఖద మాట్లాడుతూ నేడు సదస్సులో పాల్గొన్న చిన్నారుల ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. నేటి సమాజంలో బాల్య దశలోనే కొందరు డ్రగ్స్‌కు బానిసలు కావడం బాధాకరమని, వారిలో మార్పు తెచ్చేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. బావి భారత పౌరులైన విద్యార్థులు డ్రగ్స్‌కు నో చెప్పి జీవితానికి ఎస్ చెప్పాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే తాము కలలుగన్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. ఎమ్మెల్యే రాము – సుఖద దంపతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన విద్యార్థుల కు యాహు సంస్థ ప్రతినిధులు బహుమతులు అందించారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు యాహు సంస్థ ప్రతినిధులు టీ షర్ట్ లు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, ఎంఈఓ లు రజిని, బాలాజీ, యాహు ప్రతినిధులు ప్రభుకాంత్, దేవరపల్లి వినయ్, రామకృష్ణ, వెనిగండ్ల ఫౌండేషన్ డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎ.ఎ.ఎన్.ఎం & వి.వి.ఆర్.ఎస్.ఆర్ హై స్కూల్ విద్యార్థుల బహుమతుల ప్రభంజనం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ గుడివాడ నిర్వహించిన యూత్ ఫెస్టివల్‌లో బాగంగా 3/9/25 నుండి 18/9/25 వరకు వివిధ విభాగాలకు సంబంధించిన పోటీలు నిర్వహించారు. స్థానిక ఎ.ఎన్.ఎం & వి.వి.ఆర్.ఎస్.ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు శాస్త్రీయ నృత్యంలో ప్రథమ బహుమతి, తెలుగు వ్యాసరచన,సీనియర్ ఫ్యాన్సీ డ్రెస్, జూనియర్స్ శాస్త్రీయ నృత్యం, సీనియర్ ఫోక్ డాన్స్ లలో ద్వితీయ స్థానం,, ఇంగ్లీష్, తెలుగు వక్తృత్వంలో తృతీయ స్థానం స్పాట్ పెయింటింగ్,సీనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్సులు లలో కన్సోలేషన్ ప్రైజ్ లు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను వారికి శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయులను స్కూల్ ప్రిన్సిపల్ కుంజుమన్, డైరెక్టర్ఎన్.శ్రీనివాసమూర్తి, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## నల్లి ఉధృతి 8 నుంచి 10%శాతం ఉంటే కెవికెను సంప్రదించండి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** వరిలో ఆకు నల్లి ఎర్ర నల్లి ఉధృతికి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కె వి క సమన్వయ కర్త డా డి సుధా రాణి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిని ఆశించేటటువంటి నల్లి ఉధృతి చాలా తక్కువగా ఉందని (నిర్ణీత ఉధృత స్థాయికి తక్కువగా ఉందని), తద్వారా పంట దిగుబడులపై ప్రభావం లేదన్నారు. తక్కువ పరిమాణంలో ఉన్నటువంటి నల్లి నివారణకు కనుక రసాయనాలను అధిక మోతాదులో వినియోగించినట్లు అయితే సుడి దోమ ఉధృతి గణనీయంగా పెరుగుతుందని అంతే కాక నల్లిలో పురుగు మందులు తట్టుకునే శక్తి పెరుగుతుందని వివరించారు. తక్కువ ఉధృతి స్థాయిలో ఉన్న నల్లి పురుగుకు ప్రస్తుతం రసాయనాలను వాడరాదన్నారు. ఒకవేళ ఉధృతి కనుక 8 నుంచి 10 శాతం మించి ఉన్నట్లైతే కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారిని సంప్రదించిన ఎడల వెంటనే క్షేత్ర సందర్శన చేపట్టి తగు సూచనలను అందిస్తామని సుధా రాణి తెలిపారు.

## కలపటంలో స్వస్తి స్వస్త్యనారీ స్వశక్తి పరివార్



**పెడన,మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ యొక్క ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగిందని మల్లవోలు వైద్యాధికారి తరుణ్ శంకర్ అన్నారు. ఈ మేరకు ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,, గ్రామ ప్రజలు పాల్గొని వ్యాధిగ్రస్తులువైద్య పరీక్షలు 64 మంది చేపించుకుని, మందులు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వీరయ్య, హెచ్.వి సరళ, హెల్త్ అసిస్టెంట్, సిహెచ్ఓస్, ఏఎన్ఎం భవాని, ఆశా వర్కర్లు,104 సిబ్బంది డి.ఈ.ఓ రాజా పాల్గొన్నారు.

## గరికపాడుకృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ జి శివనారాయణ..



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్ :** డాక్టర్ కె. ఎల్. రావు కెవికె గరికపాడు లో ఆచార్య నాగార్జునయూనివర్సిటీ, విస్తరణ సంచాలకులు, గుంటూరు లాం ఫాం నుండి డా. కె.ఎల్.రావు కె.వి.కె గరికపాడును సందర్శించడం జరిగింది. మొదటగా కెవికె శాస్త్రవేత్తలు చేయబడుతున్న సాంకేతిక కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించి తగిన సూచనలు తెలియజేశారు.తరువాత కెవికె లోని వరి విత్తనోత్పత్తి క్షేత్రమును, సేంద్రీయ పద్ధతిలో, సహజ పద్ధతిలో వరి పంటను, పెసర, పత్తి, డ్రాగన్ ఫ్రూట్, దొండ పందిరి, పశుగ్రాస ప్రదర్శన యూనిట్లను సందర్శించి వాటి యొక్క ఉపయోగాలను రైతులకు వివరించి రైతు సేవలో నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది. కెవికె లో అజోల్ల, వానపాముల ఎరువు, గొర్రెలు మేకల, పెరటి కోళ్ల పెంపకం, విలువ ఆధారిత డెమో యూనిట్లను సందర్శించడం జరిగింది. వాటి అభివృద్ధికి, సాంకేతిక తో కూడిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. నానో యూరియా, నానో డిఏపి యొక్క సామర్థ్య పరీక్ష కె వి కె క్షేత్రంలో నిర్వహించవలసిందిగా సూచించారు. గుంటూరు గృహ విజ్ఞాన విద్యార్థులు, గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో ఉన్న గ్రామాలను సందర్శించి విద్యార్థులు యొక్క నైపుణ్యాన్ని పరీక్షించి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. తరువాత జగ్గయ్యపేట డివిజన్ లోని షేర్ మహమ్మద్ పేట, పెద్ద మోదుగు పల్లి లో అధిక సాంద్రతతో వేసిన ప్రత్తి ప్రదర్శన క్షేత్రాలను, పంట, పోషక యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.ఎం. రవి కిషోర్, శాస్త్రవేత్తలు శివ ప్రసాద్, రాజశేఖర్, ప్రభావతి, వెంకటరెడ్డి లక్ష్మీ కళ, జశ్వంత్ రెడ్డి, ఆఫీస్ సిబ్బంది, వై.పీలు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు



నాగాయలంక సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ : దివి సీమ ఆణిముత్యం తెలుగు జాతిరత్నం స్వర్గీయ మండల వెంకట కృష్ణా రావు 46వ శతజయంతి, వేడుకల్లో, భాగంగా,మార్కెటింగ్ యార్డ్,మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్, రేమాల బెనర్జీ, పూలమాలవేసి శ్రద్ధాంజలి. గతంలో ఆయనతో ఉన్న సన్నిహిత్య సంబంధాలు గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తారని ఎటువంటి, స్వార్థము లేకుండా,అభిప్రాయ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు ఆప్యాయతతో పలకరించు తూ సొంత పనులను సైతం, వదులుకొని దివి సీమప్రాంత ప్రజలకు అయిన చేసిన సేవలు ఎన లేనివని, దివిసీమ ఉప్పెనలో దివి ప్రాంతా ప్రజలకు సహాయ సహకారములు చేయుటకు, ఆయన వెంట నేను పాల్గొని వాడినని, ఆయన గురించి చెప్పుకుంటూ పోతే ఎంత సమయం అయినా తరగతి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ ప్రసంగించారు. కార్యక్రమానికి డిసి చైర్మన్, బండ్రెడ్డి. నాగ మల్లికార్జునరావు, బావదేవర పల్లి గ్రామ సర్పంచ్ మండలి. ఉదయ భాస్కర్, రేమాల.బాబురావు,మాదివాడ. అర్జున్రావు,తలశిల.వెంకట నరసింహారావు, ఉమ్మడి ఆంధ్రజోన్ సెంట్రల్ కమిటీ సభ్యులు,బండ్రెడ్డి మల్లికార్జున్, గుడివాక.శివరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు, మెండు. లక్ష్మణరావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడివాక. శివాజీ, బిజెపి సీనియర్, నాయకులు చన్నగిరి. లతా మోహన్, దివి మార్కెటింగ్ యార్డ్, ఏఎంసీ సభ్యులు ఉప్పల ప్రసాద్, తాడేపల్లి వెంకట పాపారావు,రిటైర్ ఎంఈఓ, తలశిల.రామకృష్ణ (చౌదరి మాస్టర్) ముమ్మారెడ్డి సురేష్, చందన సుబ్బారావు రేమాల చంటి ముక్కొల్లు. శివరావు, తలశిల.శివరామకృష్ణ బోగాది.సతీష్, తానంకి. చంటి,రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, బోగాధి. శివ విష్ణువర్ధన్, తలశిల. శివశంకర్, సబ్బినేని. మహేష్, ముక్కోల్లు. శివరావు, భోగి రెడ్డి. బుజ్జి,పేర్ల భీమేశ్వర రావు,మండలి అభిమానులు కూటమి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మండలి,వెంకట కృష్ణారావు, అభిమానులకు,కూటమి నాయకులకు, మిఠాయిలు పంపిణి చేసినారు.

## కత్తి గాట్లతో చికిత్స పొందుతున్న బాలుడికి అండగా గద్దె క్రాంతి



విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : విజయవాడ గణేష్ నగర్ కు చెంది 8వ తరగతి చదువుతున్న 14 ఏళ్ళ బాలుడు విజయవాడలో అదృశ్యమై ఏలూరు లో శివారులో కత్తిగాట్లతో కనిపించి విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న గాయపడ్డ చిన్నారి పరిస్థితి గురించి తెలుసుకోవడానికి టీడీపీ యువనేత గద్దె క్రాంతి కుమార్ శుక్రవారం ఆంధ్ర హాస్పిటల్కి వెళ్లారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, వైద్యులతో సమగ్రంగా చర్చించారు. ప్రస్తుతం అందిస్తున్న వైద్య సేవలతో పాటు అదనపు అవసరాలు ఉంటే, వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచిం చారు. బాలుడి వైద్య ఖర్చులన్నీ తామే భరిస్తామని, అవసరమైతే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కూడా నిధులు అందించేలా చూస్తామని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే స్థానిక పోలీసులతో గద్దె క్రాంతి మాట్లాడి నిందితులను పట్టుకుని భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు గద్దె క్రాంతి తెలిపారు. గద్దె క్రాంతి కుమార్ తో పాటు గద్దె రమేష్, యలమంచిలి రాజేంద్ర ప్రసాద్, తాడి బాబురావు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు స్వచ్ఛత పై అవగాహన పెంచేందుకు పోటీల నిర్వహణ

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు "స్వచ్ఛోత్సవ్ – స్వచ్ఛత హి సేవ"లో భాగంగా శుక్రవారం ఉదయం విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛ తపై అవగాహన పెంచేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ, డిబేట్ పోటీలు నిర్వహించారు వీఎంసి సిబ్బంది. ఎం కే బేగ్ స్కూల్, అజిత్ సింగ్ నగర్, ఇండియన్ స్ప్రింగ్ స్కూల్, పటమట, ఏపీఎస్ఆర్ఎం స్కూల్, కృష్ణలంక, సెయింట్ జాన్ స్కూల్, భవానిపురం, రాకేష్ పబ్లిక్ స్కూల్, చిట్టినగర్, ఎస్ వి ఆర్ ఎం సి, స్కూల్ కృష్ణలంక, టీ ఎమ్ ఆర్ సి స్కూల్, మాచవరం లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్, రెడ్యూస్, రియూస్, రీసైకిల్, పై వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ, డిబేట్ పోటీలను నిర్వహించి, పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ పోటీల్లో ఉత్తమ విద్యార్థులకు అక్టోబర్ రెండవ తేదీన జరిగే స్వచ్ఛోత్సవ్ – స్వచ్ఛత హి సేవ" ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తారు.

# మృదువైన, శక్తివంతమైన పని తీరుతో ఒప్పో ఇండియా ఎఫ్31 5జీ సిరీస్ ఆవిష్కరణ




విజయవాడ, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ : మృదువైన, శక్తివంతమైన, మన్నికైన పనితీరుతో ఒప్పో ఇండియా ఎఫ్31 5జీ సిరీస్ను ఆవిష్కరించింది. ఇది భారతదేశంలో మన్నిక, సున్నితమైన పనితీరు అవసరాన్ని తీర్చడానికి రూపొందించబడింది. ఈ కొత్త సిరీస్ మూడు మోడల్స్లో అందుబాటులో కలవు. ఎఫ31 ప్రోం, ఎఫ్31ప్రో, ఎఫ్31. దీర్ఘకాలిక బ్యాటరీ, మెరుగైన వేడి నిర్వహణ, అధునాతన కనెక్టివిటీతో ఇవి రూపొందాయి. ఈ అప్గ్రేడ్లతో ఎఫ్31 5జీ సిరీస్ భారతదేశంలో రూ. 35,000 లోపు అత్యంత సున్నితమైన, అత్యంత మన్నికైన స్మార్ట్ఫోన్ శ్రేణిగా నిలిచింది. వినియోగదారులు తమ ఫోన్లను తరచుగా పడవేస్తున్నట్లు అంగీకరించారు. ఎఫ్31 5జీ సిరీస్ దీనిని నేరుగా పరిష్కరిస్తుంది. ఈ వరుసలో 360ళీ కవచం ఉంటుంది, ఇది బహుళ-పొరల గాలి సంచి నిర్మాణంతో ఉంటుంది, అంతర్గత. భాగాలను బాహ్య ప్రభావం నుంచి కాపాడుతుంది. బయట దూళి నుంచి, నీటిలో మునిగినప్పుడు, 80ళీసెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలలో ఉన్న అధిక పీడన నీటిజెట్లను కూడా సమర్థవంతంగా నిరోధిస్తాయి. దుకాణదారుడు జిడ్డుగల వేళ్లతో ఫోన్ను ఉపయోగిస్తున్నప్పుడు లేదా రద్దీగా ఉండే మార్కెట్లో దూరిపోయే వ్యాపారి ఫోన్ పని చేస్తుందని ఆశించవచ్చు. ఎఫ్31 టీ, కాఫీ, పాలు, డిటర్జెంట్ తో సహా 18 రోజు వారీ ద్రవాలను కూడా తట్టుకుంటుంది. సాఫ్ట్వేర్ స్థాయిలో ఒప్పో రెండు ఇంజిన్ మృదుత్వ వ్యవస్థ, మూడు భాగాల ఇంజిన్, ప్రకాశించే ప్రదర్శన యంత్రం కలయికతో యాప్ల స్విచ్ వేయడాన్ని సాఫీగా ఉంచుతుంది. ఇది ఆరు సంవత్సరాల పాటు స్థిరంగా పని తీరు అందించాలనే హామీ ఇస్తుంది. మూడు మోడల్స్ అన్నీ కలర్ ఒఎస్15తో వస్తాయి. ఇందులో రెండు ఇంజన్ల మృదుత్వ వ్యవస్థ. ఉంటుంది. మూడు భాగాల ఇంజిన్ సిపియు జ్ఞాపక శక్తి నిల్వ, గణన పద్ధతులను సమర్థంగా నియంత్రించి అవసరం లేని పెరుగుదలను తగ్గిస్తుంది. దీని వల్ల మొత్తం మృదుత్వం 22 శాతం పెరుగుతుంది. మ్యాప్స్, వాట్సాప్, యూట్యూబ్, కెమెరా వంటి అనేక యాప్స్ను వేగంగా మార్చుకొని ఉపయోగించే వినియోగదారులు సాఫీగా పని చేస్తున్నట్లు గమనిస్తారు. నేవిగేషన్, ఫుడ్ డెలివరీ యాప్ ఇన్స్టాగ్రామ్ వంటి అనేక యాప్స్ బ్యాక్ గ్రౌండ్లో తెరిచి ఉన్నప్పుడు, వాటిలో ఏదీ అనుకోకుండా మూసివేయబడదు. దీనిలోని అనుకూల ఉష్ణ నియంత్రణ విధానం ద్వారా అధిక వేడి పరిమితిని 42 డిగ్రీల సెల్సియస్ నుండి 45 డిగ్రీల సెల్సియస్ వరకు పెంచడం జరిగింది. ఎఫ్29 యాంత్రిక నిర్మాణం ఆధారంగా, ఎఫ్31 లో హంటర్ యాంటెనా ఆర్కిటెక్చర్ 2.0 91.6 శాతం ఫ్రేమ్ వ్యాప్తితో వస్తుంది, సాధారణంగా స్మార్ట్ఫోన్లలో 50 నుంచి 70 శాతం మాత్రమే. జియో కూడా ఎఫ్31 5జీ సిరీస్ ను రూ.35,000 లోకెల్లా ఉత్తమ నెట్వర్క్ ఫోన్గా పరీక్షించింది. దీని వల్ల కాల్స్, యూపీఐ చెల్లింపులు, ప్రత్యక్ష మార్గదర్శనం నిరంతరం సాఫీగా సాగుతాయి.

## దేవరపల్లికి మ్యాన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డు



చల్లపల్లి, మేజర్ న్యూస్ : తెలంగాణకు చెందిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవ లందిస్తున్న వ్యక్తులకు ఇచ్చే డా.దాసరి నారా యణరావు స్మారక అవార్డును ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్బాబుకు అందించారు. శనివారం హైదరాబాద్ హిమాయత్నగర్లో జరిగి న కార్యక్రమంలో మ్యాన్ ఆఫ్ హ్యూమానిటీ అండ్ ఎక్స్ లెన్స్ 2025 అవా ర్డును సురేష్ బాబుకు అందించి సన్మానించారు. ఉద్యోగసంఘ నేతగా, సా మాజిక సమస్యల పరిష్కారానికి సురేష్ బాబు కృషిచేస్తున్న నేపథ్యంలో ఆయ నను విశిష్ట అతిథిగా ఆహ్వానించి అవార్డుతో సత్కరించారు. ఫ్రెండ్షిప్ మిని స్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఆలూరి విల్సన్, ప్రధాన కార్యదర్శి డా.ఎన్. ఇందిర, గౌరవ అధ్యక్షురాలు డా. పివిపి. అంజనీకుమారిల ఆధ్వర్యంలో అవార్డు ప్రదానం జరిగింది.

## వైఎస్సార్సీపీ నిరుపేద కార్యకర్తకు అండగా నిలిచిన డాక్టర్ కోదాటి నరసింహారావు



ఘంటసాల, మేజర్ న్యూస్ : ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామ శివారు నేతగాని మాలపల్లికి చెందిన వైఎస్సార్సీపీ నిరుపేద కార్యకర్త రెబ్బా రామచంద్రరావుకు ఖమ్మంకు చెందిన జగనన్న అభిమాని, సోషల్ మీడియా యాక్టివిస్టు డాక్టర్ కోదాటి నరసింహారావు అండగా నిలిచారు. రెబ్బా రామ చంద్రరావు ఆరు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో పేద కుటుంబం కావడంతో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఏమా త్రం తగ్గకపోవడంతో రామచంద్రరావు ఆరు నెలలుగా మంచానికే పరిమి తం అయ్యాడు. విషయాన్ని తెలుసుకున్న జగనన్న అభిమాని డాక్టర్ కోదాటి నరసింహారావు ఆర్థిక సహకారంతో సమకూర్చిన బియ్యం, నూనె, ఇతర పచారి సరుకులను మీడియా మిత్రులు ద్వారా గ్రామ వైఎస్సార్సీపీ నేత బూసి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదగా రామచంద్రరావు, సతీమణి రాణిలకు వారి ఇంటి వద్ద శుక్రవారం అందించడం జరిగింది. భవిష్యత్తులో అవకాశం ఉంటే తమవంతు సహకారం అందిస్తామని డాక్టర్ నరసింహారావు తెలియజేశారు. జీవనం కష్టతరంగా మారి న సమయంలో అండగా నిలిచిన వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టు, జగనన్న అభిమాని డాక్టర్ కోదాటి నరసింహారావుకు రామచంద్రరావు, సతీమణి రాణి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మత్స్యకారులకు ఇంజన్ ఆయిల్ సబ్సిడీ కార్డులు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు ప్రోత్సాహం అందిస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు యువనాయకులు మండలి వెంకట్రామ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నాగాయలంక, కోడూరు మండలాలకు చెందిన వేట ఇంజిన్ నావలు నడిపే 44 మంది మత్స్యకారులకు హైస్పీడ్ డీజిల్ సబ్సిడీ కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ హెచ్.ఎస్.డీ సబ్సిడీ కార్డుల ద్వారా వేటకు వెళ్లే మత్స్యకారుల ఇంజిన్ నావలకు నెలకు 300ల లీటర్ల డీజీలు కొనుగోలుకు ప్రతి లీటరుకు తొమ్మిది రూపాయలు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఈ సబ్సిడీని మత్స్యకారులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కర్రి కృష్ణమూర్తి, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రతిభ, ఎఫ్.డీ.ఓ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## సమూహిక ఎలుకల నివారణకు మందు ఉచిత పంపిణీ



నాగాయలంక సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ : మండలంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆర్ఎస్ కె పరిధిలోని రైతులకు, సమూహిక ఎలుకల నివారణ కోసం ఉచితంగా ముందు పంపిణీ చేయడం జరిగినది గ్రామంలోని ఆర్ ఎస్ కె పరిధిలోని రైతులకు బ్రోమో దయోలోన్ మందును 100% సబ్సిడీతో అందించి నారు నూక,మంచి నూనె, ను 96:2:2 నిష్పత్తిలో కలిపి,ఎలుకల మందు తయారు చేసే మందు, పొట్లా లను,ఏ విధంగా కలపవ లెనను, అను వివరాలు తెలియపరిచినారు.సజీవ బొరియ ల్లో ఒక్కొక్క దానిలో 10 గ్రాముల, పొట్లాలను ఉంచి మట్టితో కప్పి వేయవ లెనని, తెలియపర్చినారు వారం, రోజులు తర్వాత మళ్లీ తెర్చుకున్న బొరియల్లో కొత్త పొట్లాలు వేసి పూడ్చి వేసినచో ఎలుకల నివారణ చేయవ చ్చునని, వ్యవసాయ శాఖ అధి కారులు రైతులకు ప్రయోగాత్మకంగా చూపించి మందులు పంపిణీ చేసినారు.

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్ నియామకం

# ఒక చారిత్రాత్మక నిర్ణయం







**మైనార్టీ యువతకు నూతన అవకాశాలు కల్పించేందుకు విశేష కృషి**

**గౌసియా మస్జిద్ కమిటీ**

**తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

**పారదర్శకత, సమర్పణ, సేవా భావంతో పని చేస్తా**

**డాక్టర్ హసీమ్ బేగ్**

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్ నియమితులైన సందర్భంగా, ఇంగ్లీష్ పాలెంలో గౌసియా మస్జిద్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్ హసీమ్ బేగ్‌ని శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో డాక్టర్ హసీమ్ బేగ్ నియామకం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రుణాలు, వ్యాపార ప్రోత్సాహక పథకాల ద్వారా మైనార్టీ యువతకు నూతన అవకాశాలు కల్పించేందుకు ఆయన విశేష కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. డాక్టర్ హసీమ్ బేగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎంపీ బాలసౌరి, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పారదర్శకత, సమర్పణ, సేవా భావంతో పని చేస్తానని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని అన్నారు. గౌసియా మస్జిద్ కమిటీ చేసిన సన్మానం తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందని, అందరి సహకారంతో మైనార్టీ సంక్షేమంలో మంచి మార్పులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుల్జార్, మసీదు ప్రెసిడెంట్ సర్దారి, వైస్ ప్రెసిడెంట్ హబ్బు, సెక్రెటరీ ఇక్బాల్, ట్రెజరర్ మునీర్, ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలు దివ్యాంగుల పాలిట ఒక వరం





**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో యన్.టి. ఆర్ జిల్లాలో ప్రతి మండలం హెడ్ క్వాటర్స్‌లో భవిత కేంద్రాలు ఏర్పరచడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగుల పాలిట భవిత కేంద్రంలు ఒక వరం. రెడ్డిగూడెం భవిత కేంద్రంలో 2025-2026 విద్యా సంవత్సరం కు 20 మంది దివ్యాంగ చిన్నారులు విద్యను అభ్యసిస్తున్నారు. సమగ్రా శిక్ష ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులు (ఐ డి) చిన్నారుల కోసం విద్యను అందించుటకు డి.ఇడి స్పెషల్ ఎడ్యుకేషన్ (ఐడి) విద్యా ను అభ్యసించిన కె.ఎస్తేరేరాణి. అంధత్వం (వి.ఐ), బధిరత్వం (హెచ్.ఐ) చిన్నారుల కోసం విద్యను అభ్యసించిన షేక్. జాన్ బి, భవిత కేంద్రంలో ఉపాధ్యాయులుగా పనిచేయు చున్నారు. ఈ చిన్నారులకు నిరంతరం సేవ చేయుటకు ఆయా భవిత సెంటర్ లో పని చేయు చున్నారు. అదే విధంగా బడికి రాలేనీ విద్యార్థులకు ప్రతి శనివారం ఉపాధ్యాయులు, చిన్నారుల ఇంటి వద్దకు వెళ్ళి, 10మంది చిన్నారులకు హోమ్ బేస్ డ్ ఎడ్యుకేషన్ అందిస్తున్నారు. అదేవిధంగా డాక్టర్.యమ్. శ్రీనివాస్ ఫిజియోథెరఫిస్ట్ గా ప్రతి మంగళవారం మండలంలో ఉన్న నడకరాని చిన్నారులకు, మంచం మీద పడి ఉన్న సెరిబ్రల్ పాలసి చిన్నారులకు ఫిజియోథెరఫి అందిస్తున్నారు. అదే విధంగా మండల విద్యాశాఖాధికారి యమ్.రమేష్ బాబు ఎల్లప్పుడు భవిత కేంద్రంను సందర్శించి, భవిత కేంద్రంలో జరిగే ఫిజియోథెరఫిని, ఉపాధ్యాయులు అందించే విద్యా ను పరిశీలిస్తూ ఉంటారు. జిల్లా ఐ.ఈ. కోఆర్డినేటర్ కురాపాటి నారాయణ, భవిత కేంద్రల ను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు పట్టిక, ఫిజియోథెరఫి రికార్డు, న్యూ అడ్మిషన్ రికార్డు, మెయిన్ స్ట్రీమ రికార్డు,, యాడ్లలో దివ్యాంగులకు అలవెన్సు పెట్టడం, యు-డైస్ దివ్యాంగులను చేర్చడం గూర్చి తెలియజేశారు. భవిత కేంద్రంలో విద్యార్థులు జిల్లాస్థాయి పరుగుపందెం పోటిల్లో కె. హరిప్రియ, వరుణ్ జిల్లాలో) ప్రధమ స్థాయి స్థానాన్ని, వి. సాయిమణి కంఠ జిల్లాలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. అలాగే రాష్ట్రస్థాయిలో ఏలు రు జిల్లా ఆగిరిపల్లి మండలం, తోటపల్లి గ్రామం హీల్స్ స్కూల్ ల్లో మూడు రోజులుగా జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడాల పోటిల్లో పరుగుపందెంలో కె.హరిప్రియ, వి.సాయిమణికంఠ ఇరువూరు విజయపతాకాలు సాధించారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వతేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలస్థాయిలో ఆటలపోటీల, చిత్రలేఖనం, నృత్యప్రదర్శనం నిర్వహించడం జరుగుతుంది. గెలుపొందిన చిన్నారులకు మండల విద్యాశాఖ ఆధికారి చేతులు మీదుగా బహుమతులు అందించడం జరుగుతుంది. అదే విధంగా ప్రతి సంవత్సరం జనవరి-4వ తేదీన ప్రపంచ (బ్రేలి) డే, నిర్వహించడం జరుగుతుంది. మార్చి - 21న ప్రపంచ ఆటిజం డే, కార్యక్రమం జరుగుతుంది. ఏప్రిల్ - 2న ప్రపంచ డౌన్ సిండ్రోన్. డే, కార్యక్రమం జరుగుతుంది. సెప్టెంబర్ - 8న ప్రపంచ ఫిజియోథెరఫి దినోత్సవం, భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ భవిత కేంద్రాల దివ్యాంగులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.

## కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.విద్యాసాగర్ నాయుడు, కృష్ణాజిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.గోపిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయవ్యవస్థ, భద్రతా వ్యవస్థలు పరస్పర సహకారంతో సమర్థవంతంగా పని చేయాలని ఇరువురు ఆకాంక్షించారు. న్యాయశాఖకు పోలీసుశాఖకు ఉన్న సంబంధ బాంధవ్యాలు మరింత మెరు గుపడేలా చేస్తూ, నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా పూర్తి సహాయ సహకారాలు కావాలని, బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

## అనుమంచిపల్లిలో అర్ధరాత్రి ఓ ఇంట్లో చోరీ



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** అను మంచిపల్లిలో అర్ధరాత్రి ఓ ఇంట్లో చోరీ. 30 తులాల బంగారం, 20 వేల నగదు అపహరణ. జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాసరావు నేతృత్వంలో పోలీస్ జాగిలాలు, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్ నిపుణులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు వి కే ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపిక



**గన్నవరం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19 ఫెన్సింగ్ పోటీలకు కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వేములపల్లి కోదండ రామయ్య కళాశాల (వి.కే.ఆర్.సి) కు చెందిన ఇద్దరు విధార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు శుక్రవారం పత్రికలకు తెలిపారు. విజయవాడ లోని కృష్ణ లంక జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి ఫెన్సింగ్ ఎంపికలకు హాజరైన ద్వితీయ సంవత్సరం యం పి.సి చదువుతున్న ఏ. రెహాన్, సి.ఇ.సి చదువుతున్న పి. దుష్యంత్ లు క్రీడలో అసమాన నైపుణ్యం ప్రదర్శించడం తో సెలక్షన్ కమిటీ వీరిరువుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. త్వరలో గుంటూరు లో జరుగబోయే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు రెహాన్, దుష్యంత్ కృష్ణా జిల్లా ఫెన్సింగ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన శిక్షకులు ధనియాల నాగరాజు ను శ్రీనివాసరావు తో పాటు అధ్యాపకులు ఆర్. శ్రీనివాసరావు, కే. నాగరాజు, కే. సతీష్ కుమార్ అభినందించారు. భవిష్యత్ లో కూడా ఇదే ఉత్సాహంతో సాధన చేసి క్రీడలలో రాణించాలని రెహాన్, దుష్యంత్ లకు వారు సూచించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999